# Registration starts for participation in 12th World Hindi Conference in Fiji

December 06, 2022

# ఫిజీలో 12వ ప్రపంచ హిందీ సదస్సులో పాల్గొనడానికి సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రారంభం

డిసెంబర్ 06, 2022

ఫిజీలో 12వ ప్రపంచ హిందీ సదస్సులో పాల్గొనడానికి సంబంధించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ www.vishwahindisammelan.gov.in. లో 2022 డిసెంబర్ 06 నుండి ప్రారంభమవుతుంది. పాల్గొనే వారికి రిజిస్ట్రేషన్ ఫీజు ఈ విధంగా ఉంటుంది: భారతీయ పౌరులు: రూ. 2000; భారతీయ విద్యార్థులు: రూ. 500; విదేశీయులు: 50 అమెరికా డాలర్లు; విదేశీ విద్యార్థులు: 10 అమెరికా డాలర్లు. ఈ ఫీజును ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో లేదా ఏదైనా చెల్లుబాటు అయ్యే డెబిట్/క్రెడిట్ కార్డు ద్వారా వెబ్‌సైట్‌లో వివరించిన విధంగా చెల్లించవచ్చు. మరింత మంది పాల్గొనేలా ప్రోత్సహించడానికి గత సదస్సుతో పోలిస్తే ఈ సారి ఫీజును తగ్గించడం జరిగింది.

12వ ప్రపంచ హిందీ సదస్సు (డబ్ల్యూహెచ్‌సీ-12)ను ఫిజీ ప్రభుత్వ భాగస్వామ్యంతో ఫిజీలోని నాడీలో 2023 ఫిబ్రవరి 15-17 వరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది. ఈ సదస్సుకు "హిందీ: సాంప్రదాయ విజ్ఞానం నుండి కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వరకు" అనే థీమ్‌ను ఎంచుకున్నారు. ఈ సదస్సుకు సంబంధించిన వెబ్‌సైట్ మరియు లోగోను 2022 అక్టోబర్ ప్రారంభంలో విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ ఆవిష్కరించారు.

ఫిజీలో పర్యటించే సందర్శకుల కోసం, వెబ్‌సైట్‌లో గత ప్రపంచ హిందీ సదస్సుల గురించిన సమాచారంతో పాటు 12వ ప్రపంచ హిందీ సదస్సుకు సంబంధించిన సమాచారం, వీసా అవసరాలు, బస ఇంకా కోవిడ్-19 మార్గదర్శకాలు మొదలైనవి ఉంటాయి. కార్యక్రమం గురించి అలాగే 12వ ప్రపంచ హిందీ సదస్సులో విద్యా సంబంధ సెషన్ల గురించి సవివర సమాచారంతో త్వరలోనే ఈ వెబ్‌సైట్ అప్‌డేట్ చేయబడుతుంది.

**న్యూఢిల్లీ**

**డిసెంబర్ 06, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.